
RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 95 | పేజీలు : 4 | బుధవారం 7 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



అణువుల రహస్యాన్ని ఛేదించిన పరిశోధన.. ఇద్దరు శాస్త్రవేత్తలకు కెమిస్ట్రీ నోబెల్



భారత్ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై పెంచారు

పాతికేళ్ల ప్రజా ప్రస్థానం..

ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని కొనియాడిన రాష్ట్ర మంత్రివర్గం

దూరదృష్టి, సమర్థ పాలనతో దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని కితాబు

దేశసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది. తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య - మిగతా3లో



నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్‌గా భావిస్తా

- తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై స్పందించిన రాహుల్ గాంధీ
- తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని వెల్లడి
- 'ఇండియా' కూటమి ఎంపీలతో ఖర్గే భోజన సమావేశం
- ఈసీపై పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం
- భేటీ అనంతరం జంతర్ మంతర్‌లో నిరసనకు విపక్షాలు సిద్ధం



ఏపీలో కొత్త విమానాశ్రయాలు

ఏర్పాటు చేయబోతున్నాం

కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాలకు భూసేకరణ పూర్తయిందన్న రామ్మోహన్ నాయుడు

భోగాపురం ఎయిర్‌పోర్టుతో పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ధీమా

విశాఖ ఎకనామిక్ రీజియన్ త్వరలోనే వాస్తవరూపం దాల్చుతుందన్న కేంద్ర మంత్రి

ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

డీఏ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు

- తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ అదిరిపోయే గుడ్‌న్యూస్
- ప్రభుత్వ ఉద్యోగులకు అందించే కరవు భత్యం డీఏ పెంచుతూ అధికారిక ఉత్తర్వులు జారీ
- వివిధ పే స్కేళ్ల ఉద్యోగులకు జనవరి 2024, జూలై 2024లకు సంబంధించిన డీఏ పెంపును ప్రభుత్వం ఖరారు
- పెంచిన డీఏను అక్టోబర్ 2026 జీతంతో కలిపి నవంబర్ 1వ తేదీన చెల్లించనున్నారు.



హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. రెండు పెండింగ్ డీఏలకు సంబంధించిన బకాయిలను చెల్లించడంతో పాటు సాధారణ డీఏను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ డీఏను జనవరి 2024 నుంచి 33.67 శాతం నుంచి 37.31 శాతానికి పెంచారు.అలాగే జూలై 2024 నుంచి ఈ డీఏను 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇక 2020 పే స్కేల్‌లోని ఉద్యోగులకు డీఏను 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచారు. 2015 పే స్కేల్‌లోని ఉద్యోగులకు డీఏను 73.344 శాతం నుంచి 78.06 శాతానికి పెంచగా, జూలై 2024 నుంచి 78.06 శాతం నుంచి 81.728 శాతానికి పెంచారు. అలాగే యూజీసీ, - మిగతా3లో


ఎలాంటి కోతలు లేకుండా

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

- యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్..
- రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!
- బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ
- గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి
- జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం

హైదరాబాద్

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, - మిగతా3లో



ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తా

- త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం..
- బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!
- బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి
- పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి
- కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ద్రామాలని విమర్శ

సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో మంటలు.. తప్పిన ముప్పు

- సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం
- యాదాద్రి జిల్లా బీబీనగర్ సమీపంలో ఘటన
- బ్రేక్ లైనర్, చక్రం రాపిడితో చెలరేగిన మంటలు
- ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడి



సీమ వార్త సాయంకాలం

బుధవారం 7 అక్టోబర్ 2026

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

ఎలక్షన్ ఏదైనా...
జనసేనకు 100% స్ట్రైక్ రేట్ లక్ష్యం..!!

జనసేన దళిత నేతల ఆత్మీయ సమావేశం. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజకీయ చర్చ..

కూటమి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని తీర్మానం.

రాజకీయ పదవులే కాదు.. రాజ్యాంగ పదవులను సైతం ఇచ్చేది జనసేనే.

అనంత సమావేశంలో పాల్గొన్న... ఉమ్మడి జిల్లా దళిత నేత పార్టీ కార్యదర్శి గోరంట్ల సురేష్.

వైకాపా దుర్మార్గపు చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపు.



శాఖల పని తీరుతోనే...
వ్యవస్థల అభివృద్ధి..!!

.....డి.హీరేహాల్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విస్తృత పర్యటన.

పలు కార్యాలయాలను తనిఖీ చేసిన.... తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

....శానిటరీ కాంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలి

....డ్రాప్ అవుట్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదు...జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.





అనంతపురం, అక్టోబర్ 07 సీమ వార్త సాయంత్రం.

డి.హీరేహాల్ మండలంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విస్తృతంగా పర్యటించారు. బుధవారం డి.హీరేహాల్ మండల కేంద్రంలోని కోట వీధిలో ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న మెనూ వివరాలను, భోజన వసతులను జిల్లా కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.అనంతరం డి.హీరేహాల్ మండల కేంద్రంలోని డీఆర్డీఏ వెలుగు కార్యాలయాన్ని తనిఖీ చేసి స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేపడుతున్న శానిటరీ కాంప్లెక్స్/మరుగుదొడ్ల నిర్మాణ పనులను, వాటి పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శానిటరీ కాంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ?ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల పనితీరు, సంఘాల రికవరీ, ఆర్థిక పురోగతి తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలు బాగా పనిచేస్తున్నాయా లేదా, ఓవర్ డ్యూ ఏమైనా ఉందా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.తదనంతరం డి.హీరేహాల్ లోని విలేజ్ హెల్త్ క్లినిక్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, వైద్యసేవలు నాణ్యతగా అందించాలని సూచించారు. ?ఆ తర్వాత మండలంలోని మడేనహళ్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పాఠశాల కు హాజర య్యేలా చూడాలని, డ్రాప్ అవుట్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని, నాణ్యమైన విద్య బోధన చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి విద్యార్థులం దరూ క్రమం తప్ప కుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ దాస నాయక్, ఏపీఎం రామకృష్ణ, సీసీలు, యానిమేటర్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





కాంట్రాక్టు ఉద్యోగులు....
వైద్యం మాని సమ్మెకు పూని

జిల్లా కేంద్రంలోని డి ఎం హెచ్ ఓ కార్యాలయం ముందు దీక్షకు శ్రీకారం

ఎన్నోసార్లు బాధలు చెప్పుకున్నాం.... విన్నారు వదిలేసారు.

పాల్గొన్న... కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ గోరంట్ల నాగరాజు

బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కు వినతి పత్రం అందజేత.



గోరంట్ల (పుట్టపర్తి) అక్టోబర్ 7 సీమ వార్త సాయంత్రం.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ విభాగంలో వివిధ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ఆసుపత్రి, సర్వజన ఆసుపత్రుల్లో వివిధ వైద్య సహాయ వృత్తుల్లో ఒప్పంద ఉద్యోగులుగా అనగా నర్సులు, ఫార్మసీ ఆఫీసర్లు, లాంటెక్నిషన్లు, రేడియోగ్రాఫర్లు మరియు ఇతర వృత్తి నిపుణుల పనిచేస్తున్నాం. శాశ్వత ఉద్యోగులవలే అర్హత ఉండి, తగు కమిటీ లచేత శాశ్వత ఉద్యోగుల లాగే నియమింపబడి, శాశ్వత ఉద్యోగుల్లాగానే మా విధులు నిర్వహిస్తున్నప్పటికీ మాకు తగు జీతం కానీ ప్రయోజనాలు కానీ అందటం లేదు. మాకు జీతం పెరిగి ఐదేళ్లు అయ్యింది మరియు అది కూడా కేవలం బేసిక్ మాత్రమే ఇస్తున్నారు



అదికూడా 2020 పి ఆర్ సి బేసిక్ . శాశ్వత పోస్టుల్లో శాశ్వత ఉద్యోగులు ఉండాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అత్యున్నత న్యాయ స్థానాలు, - మిగతా 3లో

ప్రజలను....బాబు నమ్మించి
మోసగించాడు..!!

....ఈ ప్రాంత రైతుల నోట్లో మట్టి కొట్టిన...రాప్తాడు మాజీ ఎమ్మెల్యే.

....మండలంలోని 15 గ్రామ పంచాయతీలు వైసిపి కైవశం చేసుకోవాలి

.....రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి.

సీమ వార్త సాయంకాలం

బుధవారం 7
అక్టోబర్ 2026

ఎలక్షన్ ఏదైనా... జనసేనకు 100% స్ట్రైక్ రేట్ లక్ష్యం..!!





అనంతపురం: అక్టోబర్ 7 సీమ వార్త సాయంత్రం. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనంతపురంలోని బల్ల మినీ ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ దళిత నేతల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల పరిధి నుంచి పలువురు జనసేన దళిత నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరై స్థానిక రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో తీర్మానించినట్లు నాయకులు తెలిపారు. రాజకీయ పదవులతో పాటు రాజ్యాంగబద్ధమైన పదవుల్లోనూ దళితులకు అవకాశాలు కల్పించడంలో జనసేన పార్టీ ప్రాధాన్యత ఇస్తోందని వారు పేర్కొన్నారు.వైకాపా పాలనలో చోటుచేసుకున్న దుర్మార్గపు చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో దళితులకు జనసేన పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత పట్ల సమావేశానికి హాజరైన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత నేత, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి గోరంట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

54 ఏళ్ల మాదిగల భూమికి ఎసరు..

యాడికి తహసీల్దార్ తీరుపై ఎమ్మార్పీఎస్ మండిపాటు

తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధిత కుటుంబంతో నిరసన దీక్ష



తాడిపత్రి/యాడికి అక్టోబర్ 7 సాయంకాలం (సీమ వార్త): యాడికి మండలం వేములపాడు గ్రామానికి చెందిన బుజ్జిగాళ్ల సుంకన్న అనే మాదిగ రైతుకు 1974లో ప్రభుత్వం డి-పట్టా కింద భూమి మంజూరు చేసి పట్టాదారు పాసుపుస్తకం అందజేసింది. 54 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ఆ భూమిని ఆర్వోచ్ లో తన సామాజిక వర్గం పేరు ఉందనే సాకుతో యాడికి తహసీల్దార్ తన సామాజిక వర్గానికి దారాదత్తం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, జిల్లా ఇంచార్జి చిన్న సుబ్బారావు సూచనతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం యాడికి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఎర్రటి ఎండలో బాధిత కుటుంబంతో కలిసి దీక్ష శిబిరం ఏర్పాటు చేసి తహసీల్దార్ వైఖరి నశించాలని నినాదాలు చేశారు. రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేసే వరకు దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన మాదిగల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని, అవసరమైతే జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ సమన్వయకర్త దేవరాజు, యాడికి మండల బాధ్యులు ఎంపీ పుల్లయ్య, మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు నరసింహులు, సూర్యుడు, రామాంజనేయులు, చిన్న రాముడు, లక్ష్మీనారాయణ, రామకృష్ణ మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కరువు పరిహారం పెంచాలని రైతు సంఘం డిమాండ్.





పావగడ. అక్టోబర్ 7: (సీమ వార్త సాయంత్రం) పావగగడ: తుమకూరు జిల్లాలో 147 ఏళ్లలో ఎన్నడూ లేని తీవ్ర కరువు నెలకొందని, ప్రతి రైతు కుటుంబానికి రూ.25 వేల నుంచి 30 వేల వరకు తక్షణ పరిహారం ఇవ్వాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. పావగడ తాలూకా కార్యాలయం ఎదుట మంగళవారం రోడ్డు దిగ్బంధం నిర్వహించిన రైతులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారప్ప ఆధ్వర్యంలో తహశీల్దార్ వై.రవికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని 10 తాలూకాల్లో వర్షాభావంతో చెరువులు అడుగంటాయి. వెయ్యి అడుగుల బోర్లలోనూ నీరు పడటం లేదు. అడక, కొబ్బరి, తమలపాకు తోటలు ఎండిపోయాయి. పశువులకు మేత, నీరు కరువైంది. కూలీలకు పనులు లేక వలసలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. విబిజి రామ్ జి కింద ప్రతి పంచాయతీలో పనులు కల్పించి వారంవారీ కూలీ చెల్లించాలి. ప్రతి హోబళిలో మేత బ్యాంకు, గోశాలలు ఏర్పాటు చేయాలని ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు విడుదల చేసి రూ.2500కు పెంచాలి. ఫారం 50, 53, 57 దరఖాస్తుదారులకు బగర్ హుకుం కింద భూములు మంజూరు చేయాలని పూజారప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు శివు, నాయకులు గోపాల్, దుర్గప్ప, రాజన్న, ఈరన్న, నరసింహప్ప, ఫకీరప్ప, హనుమంతరాయ, మార్జన్, శ్రీనివాస్, చిత్తన్న, గంగప్ప పాల్గొన్నారు.

తాగునీటి పథకం ఎన్ ఎస్ ఆర్ డబ్ల్యు డి ఎస్ పై సమీక్ష.

.....ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి చర్చలు.



మడకశిర అక్టోబర్ 7 సీమ వార్త సాయంత్రం. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం పరిశుభ్రమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఎన్ ఎస్ ఆర్ డి డబ్ల్యూ ఎస్ పథకం పనితీరుపై బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర బాలల హక్కు పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ, పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. పంపులు, పైప్‌లైన్ల పనితీరును మెరుగుపరచి తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి, ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మనో నాయక్ గ్రామీణ నీటి సరఫరా విభాగం సిబ్బంది, ఇతర శాఖల అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎన్నిక ఏదైనా... జనసేనకు 100% స్ట్రైక్ రేట్ తెద్దాం.

....అనంతలో... దళిత జన సైనికులు ఆత్మీయ కలయిక.

పాల్గొన్న.. ఉమ్మడి జిల్లా కార్యదర్శి గోరంట్ల సురేష్.



గోరంట్ల అక్టోబర్ 7 సీమ వార్త సాయంత్రం. ఉమ్మడి అనంతపూర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో దళిత నాయకుల ఆత్మీయ సమావేశం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి అండగా ఎంతోమందికి పల్లకీలు మోసం ఎంతోమందికి ఊడిగం చేసాం కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ ని సీఎం చేయాలి అలాగే స్థానిక సంస్థల్లో 100% స్ట్రైక్ రేట్ గెలవాలి అంటే దళితుల సమైక్యత అవసరం ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో ఉన్న దళిత నాయకులంతా సమావేశమై జనసేన పార్టీకి దళితులు అండగా ఉండాలని జనసేన పార్టీ దళిత నాయకులు నిర్ణయించడం జరిగింది. త్వరలోనే దళిత నాయకులంద కలిసి ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో మరొక పెద్ద ఎత్తున మీటింగ్ ఏర్పాటు చేసి పవన్ కళ్యాణ్ కి అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లి పవన్ కళ్యాణ్ కి అండగా ఉందాం మేము పవన్ కళ్యాణ్ వెంటే అని అందరిని ఒకే తాటిపైకి తెచ్చే విధంగా నాయకులు కసరత్తు ఇట్లు ఉమ్మడి అనంతపూర్ జిల్లా నాయకులు

అక్టోబర్ 8న కలెక్టరేట్లో.....

ఎస్సీ ఎస్టీలకు నేడే స్పెషల్ గ్రీవెన్స్ డే

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్



గోరంట్ల అక్టోబర్ 7 సీమ వార్త సాయంత్రం. ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 8 న పుట్టపర్తిలో సత్యసాయి జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించుచున్నట్లు జిల్లా ఎస్టి ఎస్సి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్ బుధవారం తెలిపారు జిల్లాలో ని అన్ని మండలాలకు చెందిన ఎస్సీ ఎస్టీ భూముల సమస్యల సంక్షేమ పథకాలు సేవలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను అధికారులకు అందజేయవచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని దళిత గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వీఆర్ఏల దీక్షకు ఆర్సిపి మద్దతు

వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా



ఓబులదేవరచెరువు (సెప్టెంబర్8)సీమవార్త సాయంత్రం:సమస్యల సాధనకై రిలే దీక్షలు చేపట్టిన వీఆర్ఏలకు ఆర్సిపి నాయకులు మద్దతు తెలిపారు.స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట వీఆర్ఏలుగా పనిచేస్తున్న స్థానిక సిబ్బంది గత రెండు రోజులుగా వారి డిమాండ్ల పరిష్కారం కోసం రిలే దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే.వీరికి బుధవారం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా, ఇతర నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు... గ్రామస్థాయిలో రెవెన్యూ సహాయకులుగా పనిచేస్తున్న వీఆర్ఏలను రెగ్యులర్ చేసి పేస్కేలు అమలు చేసేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరాలుగా వీఆర్ఏలుగా కొనసాగుతున్న ప్రభుత్వం విరిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. చాలీచాలని జీతాలతో వారి బతుకులు ఆగమ్య గోచరంగా మారయాన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడి వీఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు రంగప్ప, రామప్ప,చిన్న కొండప్ప, అల్లాబకాష్,గంగరాజు తోపాటు పలువురు ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను....బాబు నమ్మించి మోసగించాడు..!!



చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 07, (సీమ వార్త):

ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి, గద్దెనెక్కిన తరువాత రాష్ట్ర ప్రజలను రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేశారని, అలాగే రాప్తాడు నియోజక శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మా కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్ లకు ఆశపడి , హంద్రీనీవా కాలువలో కాంక్రీట్ పనులకు సహకరించి ఈ ప్రాంత రైతుల నోట్లో మట్టి కొట్టిందని, హంద్రీనీవా కాలువలలో నీళ్ళు ఏ క్కడ కూడా ఒక చుక్క నీరు నిలవకుండా ముందుకు పొర్లి పోతుండటంతో రైతుల తొట్లలోని బోర్ల లో నీళ్ళు లేక అడగంటి పోతున్నాయని, రాప్తాడు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్థి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లోని సి ఎస్ ఆర్ పంక్షన్ హాల్ లో వైసిపి ఆద్వర్యంలో సభ్యత్వ ఐ.డి కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చారు. ముందుగా చెన్నేకొత్తపల్లి లో వున్న వే.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం ఏర్పాటు చేసిన వేదికలో తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కీర్తి శేషులు దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ముఖ్య మంత్రిగా వున్న హయంలో ను, అలాగే వై .ఎస్ . జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా వున్న వైఎస్ఆర్సీపీ హయంలో రాష్ట్ర ప్రజలకు , మహిళలకు, డ్వాక్రా మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు , విద్యార్థులకు వారి అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విఫలం అయ్యారని, అన్నారు. హంద్రీనీవా కాలువలో కాంక్రీట్ బెడ్డింగ్ వేయించి, చిత్తూరు కు నీళ్ళను తీసుకెళ్లేందుకు, ఈప్రాంత రైతులకు మోసం చేసి, కాలువలో సిమెంట్ కాంక్రీట్ బెడ్డింగ్ వేయించారని దీంతో ఈ ప్రాంత రైతుల పొలాల్లోని బోర్లు నీళ్ళు లేక అడుగంటిపొయ్యాయని అన్నారు.కమీషన్ లకు ఆశపడి మన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కాలువలలో కాంక్రీట్ బెడ్డింగ్ వేయడానికి కాంట్రాక్టర్లకు సహకరించి రైతుల నోట్లో మట్టి కొట్టిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చెన్నేకొత్తపల్లి మండలంలోని 15 గ్రామ పంచాయితీలలో సర్పంచుల స్థానాలను వైసిపి కైవసం చేసుకోవాలని ఇందుకు అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని ఆయన వైసిపి శ్రేణులకు పిలుపు నిచ్చారు. వైసిపి సభ్యత్వం గుర్తింపు కార్డు కలిగియున్న వారు ఆకస్మికంగా ప్రమాదంలో. మృతి చెందితే మృతుడి కుటుంబానికి రూ,5 లక్షల రూపాయిల భీమా సౌకర్యాన్ని వై .ఎస్. జగన్మోహన్ రెడ్డి,కల్పించారని అన్నారు. అనంతరం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. మనలో వున్న చిన్న, చిన్న మనస్పర్థలు ప్రక్కన పెట్టి వైసిపి బలోపేతానికి కృషి చెయ్యాలని అన్నారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను చైతన్యం చేస్తూ చంద్రబాబు నాయుడు చేస్తున్న అబద్దాల హామీల మోసాన్ని తెలియ చెయ్యాలని అలాగే వై . ఎస్.రాజశేఖర్ రెడ్డి హయంలోనూ, జగన్మోహన్ రెడ్డి హయాంలో అమలైన సంక్షేమ పథకాలను, అభివృద్ధి ని ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్థి ప్రకాశ్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కన్వీనర్ డోలా రామచంద్రారెడ్డి, జడ్.పి.టి.సి.మెట్టు గోవిందరెడ్డి, ఎంపీపీ మజ్జిగ అంజలి,అంకె లక్ష్మన్న ,ఎస్.టి.డి శ్రీనివాసరెడ్డి, సన్నాయప్ప, ప్యాధిండి నరసింహారెడ్డి,మాజీ సర్పంచి మాడెం కృష్ణారెడ్డి,కొన జయారామిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మండల నరసింహాలు, మన్నేరు నరసింహాలు, బసంపల్లి సాకే రామాంజినేయులు, రామదాసప్ప, శంకరప్ప లతో పాటు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులు.... వైద్యం మాని సమ్మెకు పూని.



-మొదటిపేజీ తరువాయి

రాజ్యంగా వ్యవస్థ హెచ్చరిస్తున్నప్పటికీ మాకు అవుధమయిన న్యాయం జరగడంలేదు. అందుకని వివిధ విధుల్లో ఉన్నప్పటికీ మేమువ్సంగతితమై మా న్యాయమైన హక్కులకోసం పోరాటం జరుగుతుంది. ఈ నేపథ్యం లో ప్రజా ప్రతినిధులకు ఉన్నతాధికారులకు, శాసన సభ్యులకు, మంత్రులకు ఎన్నో సార్లు మా బాధలు విన్నవించుకున్న సరైన స్పందన లేదు. అందువల్ల మేము పోరు బాట పెట్టవలసి వచ్చింది. ఇంతకు మునుపే మేము విధులు బహుస్కరిస్తాం అని ప్రభుత్వానికిత్తెలియజేసిన స్పందించడానికి ఒక నెల సమయం అడగడం జరిగింది. కానీ ప్రభుత్వ స్పందన లో ఎటువంటి సానుకూలత లేకపోవడం వలన మేము ఈరోజు బుదవారం 7 వతేది నుంచి పూర్తి స్థాయి సమ్మెలోకి విధులు బహిష్కరించి చెయ్యటానికి సిద్ధపడుతున్నాం అని తెలియ చేస్తున్నాం. అలగే ఈ రోజు 200 పైగా జిల్లా కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన శిబిరానికి చేరి నినదించారు. ఈ కార్యక్రమానికీ ఏపీ ఎన్జీవో జిల్లా సంఘం అధ్యక్షుడు, లింగా రామ్మోహన్ మినిస్టీరియల్ సంఘం అధ్యక్షుడు బాబా, జిల్లా సంఘం అధ్యక్షుడు జనార్ధన్ , ఏపీ ఎన్జీవో కదిరి తాలూకా అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి గారు హాజరు అయ్యి సంఘీభావం తెలిపారు. మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జివిమ్ శేఖర్ గారికి వినతి పత్రం అందచేయ్యటం జరిగింది.ముఖ్య డిమాండ్లను వివరిస్తూ కాంట్రాక్టు ఉద్యోగులందర్ని రెగ్యులర్ చెయ్యాలని, రెగ్యులర్ చేసేంతవరకు 100 % గ్రాస్ వేతనం (అనగా కాంట్రాక్టు వ్యవస్థ లో స్త్రశీ అశీ. 127 ద్వారా 2018 వరకు కొనసాగిన పద్ధతిలోనే) చెల్లించాలని, విధి నిర్వహణ లో మరణించిన వారికి 50 లక్షలు ఎక్స్గ్రాటి చెల్లించాలన్నారు. దయచేసి మా డిమాండ్స్ మా హక్కులు అని, అవి రాజ్యంగా బద్దమైనవి అని గ్రహించి ప్రజలు, మీడియా ప్రతినిదులు సహకరించాలని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర కోఆర్డినేటర్ నరేంద్ర, జిల్లా కన్వీనర్ జ్యోతి లింగా, ట్రెజరర్ ఉష , కొ ఛైర్మెన్ రహ్మతుల్ల, కోఆర్డినేటర్ అమర్నాథ్ ఇతర కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీ ఉలవలు వెంటనే పంపిణీ చేయాలి

ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా



ఓబులదేవరచెరువు (అక్టోబర్8)సీమవార్త: సాయంత్రం.

గత మూడు రోజులుగా సర్వర్ పనిచేయకపోవడంతో రైతులకు అందించాల్సిన సబ్సిడీ ఉలవల పంపిణీలో జాప్యం జరగడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్న ఆరోపించారు. స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద ఆర్సీపీ నాయకులతోపాటు పలువురు రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మున్న మాట్లాడుతూ... అధికారులు వెంటనే స్పందించి ఉలవల పంపిణీ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మూడు రోజులుగా రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఫలితం లేదన్నారు.దీంతో రైతుల కష్టాలు గుర్తించి అధికారులు పంపిణీ జరిగేలా చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో పాటు పలు రైతులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

బుధవారం 7
అక్టోబర్ 2026

కడుపునిండా తింటున్నారు... నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారు.

గోరంట్లలో....సవితమ్మ అన్న క్యాంటీన్ కు విశేష స్పందన.

పేదలకు అన్నం వడ్డించిన... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.



కడుపు నింపిన అన్నపూర్ణేశ్వరి అని మంత్రి సవితమ్మ ను మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల అక్టోబర్ 7 సీమ వార్త సాయంత్రం. రుచికరమైన భోజనం కడుపునిండా తిని కడుపు నింపుకొని ఆనందపడుతూ సంతృప్తి చెంది అన్నదాత సుఖీభవ అంటూ మంత్రి సవితమ్మ ను నిండు మనసుతో దీవిస్తున్నారు గోరంట్లలో రూ, 5 రూపాయలకే అన్నం తింటున్న పేద ప్రజలు.గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద మంత్రి సవితమ్మ స్థానిక పేద ప్రజల సౌకర్యార్థం సొంత నిధులతో అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మండల టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, మైనార్టీ నాయకులు అజంతుల్లా, మేకల జయరాం, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర,రవి మోహన్, డీలర్ బొబ్బిలి రాము తదితరులు పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా కడుపునిండా భోంచేసిన పేద ప్రజలు మాట్లాడుతూ ఆకలితో ఉన్న పేదలకు ఐదు రూపాయలకే

పోషక ఆహారమే పిల్లలకు ఆరోగ్యకరం.





బూదిలి 2 లో పౌష్టికాహార మాసోత్సవాలు.

సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

గోరంట్ల అక్టోబర్ 7 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలం బుదిలీ సెక్టార్ బుదిలీ 2 అంగన్వాడీ కేంద్రశి నందు ప్రాజెక్టు సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి మేడమ్ ఆదేశాల మేరకు సూపెర్వైసర్ మంజుల మేడమ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవశీ, 9 వ జాతీయ పౌష్టికాహార మాషోత్స వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. చిన్నారుల లో ఆరోగ్యం తో పాటు ఆటపాట లు శారీరకంగా మానసికంగా, సామాజిక అభివృద్ధి జరగాలి అంటే ఈ పోషక ఆహారం చాలా అవసరం.ఆహారం లో వైవిధ్యత తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి అని,,ప్రతి రోజు సమతులమైన ఆహారాన్ని తీసుకోవాలని, నిత్యం మనం తినే ఆహారం లో తప్పనిసరిగా ఆకుకూరలు,కూరగాయలు, పప్పు దినుసులు, చిరు ధాన్యాలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల నుంచి లభించే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని తెలియ చేయటం జరిగింది. గర్భవతి గా వున్నప్పటి నుంచే మంచి ఆహారం తీసుకోవడం వల్ల పుట్టే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుంది,,బిడ్డ ఎదిగిన తర్వాత కూడా అనారోగ్య సమస్యల బారిన పడకుండ వుండగలుగుతారు.,ఈ అంగన్వాడీ కేంద్రాల నందు పౌష్టికాహార ఎక్సహిబిషన్ నిర్వహించటం జరిగింది. ఏఎన్ఎం సరస్వతి, పార్వతి, ఎం ఎల్ హెచ్ పి ప్రశాంతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్ లక్ష్మి దేవి,మిగిలిన పంచాయతీ లోని అంగన్వాడి కార్యకర్తలు, బాలింత లు, వూరి గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మారుతున్న ఆహారపు అలవాట్లే...ఆరోగ్యానికి హాని.





.....వానవోలు, పుట్టగుండలపల్లి, జీనంవాండ్లపల్లిలో ఘనంగా అంగన్వాడి ఉత్సవం ,

.....పౌష్టికాహార మాసోత్సవాశ్రీశ్రీశీ పాల్గొన్న...టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ.

... సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో.... మూడు గ్రామాల్లో కార్యక్రమాలు.

గోరంట్ల: అక్టోబర్ 7 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలంలోని వానవోలు, పుట్టగుండలపల్లి, జీనంవాండ్లపల్లి గ్రామాలలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో అంగన్వాడి ఉత్సవం మరియు పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మూడు గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, తల్లులు--పిల్లల సంక్షేమంపై ప్రజలకు అవగాహన కల్పించారు.వానవోలు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల కన్వీనర్ బాలకృష్ణ, జనసేన మండల కన్వీనర్ సంతోష్ హాజరయ్యారు. వీరితో పాటు వానవోలు పంచాయతీ నాయకులు రామచంద్రరావు, నాగేష్, రంగనాథం, రఫీ, జిలాన్, నాగరాజు, శ్రీరాములు, వెంకటేష్, సీనప్ప తదితరులు పాల్గొన్నారు.పుట్టగుండలపల్లి గ్రామంలో నిర్వహించిన అంగన్వాడి ఉత్సవంలో సాయి, జయచంద్రారెడ్డి, షణ్ముఖ, వెంకటశివప్ప, గంగాది, సూర్యప్రకాష్ రెడ్డి, మహేష్, పాపన్న తదితర పంచాయతీ నాయకులు పాల్గొని అంగన్వాడి సిబ్బందిని అభినందించారు.

జీనంవాండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ బాలకృష్ణ మాట్లాడుతూ.. పూర్వకాలంలో ప్రజలు సహజమైన, సంప్రదాయబద్ధమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండేవారని తెలిపారు. ప్రస్తుతం మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ తమ ఆహారపు అలవాట్లను మార్చుకొని పోషక విలువలు కలిగిన సహజ ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.కూటమి నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని అన్నారు. చిన్నారులకు ప్రీ-స్కూల్ విద్య అందించడంతో పాటు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ తల్లిలా పిల్లలను ఆదరిస్తూ సేవలందిస్తున్నారని కొనియాడారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ.. పౌష్టికాహారం ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు. ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు, పెరుగు, గుడ్డు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వయస్సుకు అనుగుణంగా తీసుకోవాలని సూచించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడం, ఆరోగ్యకరమైన ఎదుగుదల, మెరుగైన శారీరక--మానసిక అభివృద్ధి కోసం తల్లిదండ్రులు అంగన్వాడి కార్యకర్తల సూచనలు పాటించాలని నాగరాణి కోరారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న ప్రీ-స్కూల్ విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య అవగాహన, వృద్ధి పర్యవేక్షణ తదితర సేవలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల కోసం నిర్వహిస్తున్న ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, పోషకాహార ప్రాధాన్యత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తల్లులకు చిన్నారుల ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్యం, పిల్లల ఎదుగుదలపై సూచనలు అందించారు. వానవోలు, పుట్టగుండలపల్లి, పులేరు పంచాయతీలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులను ఆయా పంచాయతీల కూటమి నాయకులు వారి సేవలను గుర్తిస్తూ ఘనంగా సత్కరించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు మరియు మహిళల సంక్షేమం కోసం అంగన్వాడి సిబ్బంది చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు, తల్లులు, చిన్నారులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

రాయితీపై పప్పుసెనగ విత్తన పంపిణీ.



పెనుకొండ అక్టోబర్ 7 సీమవార్త సాయంకాలం. మండల పరిధి లోని అడదాకులపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులకు రాయితీ పై జేజీ -11 రకం పప్పుశెనగ విత్తనం బుధవారం రైతులకు పంపిణీ చేశారు. సందర్భంగా వ్యవసాయ అధికారిని చందన మాట్లాడుతూ పప్పుశెనగ పూర్తి ధర క్వింటాలుకు రూ.9000 లు కాగా, ప్రభుత్వం రైతుల కోసం 35శాతం రాయితీ అందించగా , రైతు వాటా క్వింటాలుకు రూ.5850 తో అందిస్తున్నదన్నారు. 20 కిలోల బస్తాకు రైతు కట్టవలసిన మొత్తం రూ. 1170లని తెలియజేశారు.పప్పు శనగ వేసే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లికార్యక్రమంలో ఎమ్మార్వో స్వాతి, మండల వ్యవసాయ అధికారిణి కె సి చందన, మండల కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ కేశవయ్య, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాసులు,నాగలూరు నారాయణ స్వామి,మాజీ సర్పంచ్ సోమశేఖర్, గుట్టూరు సూరి , వ్యవసాయ విస్తరణ అధికారి యం అశోక్ కుమార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది భవ్య శ్రీ మరియు రైతులు పాల్గొన్నారు.


ఏపిపియస్ఏ రాష్ట్ర నాయకులకు ఘన సన్మానం

జిల్లా వ్యాప్తంగా హాజరైన ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు



తాడిపత్రి అక్టోబర్ 7 సాయంకాలం: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఏపిపియస్ఏ) నూతన రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికైన జిల్లా నాయకులకు తాడిపత్రి పట్టణంలో బుధవారం ఘనంగా సన్మానం చేశారు. తాడిపత్రి పట్టణంలోని గుడ్ షెఫర్డ్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఏపిపియస్ఏ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనంతపురం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సూర్య హైస్కూల్ కరస్పాండెంట్ దూదేకుల బాబయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డిలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి రామ గోవింద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ... అనంతపురం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ చేపడుతున్న సేవలను, పోరాటాలను గుర్తించి రాష్ట్ర సంఘం జిల్లాకు కీలక బాధ్యతలు అప్పగించడం గర్వకారణమని తెలిపారు. కరస్పాండెంట్లందరి సహాయ సహకారాలతో ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మూడు కీలక పదవులు రావడం జిల్లా కరస్పాండెంట్లందరికి గర్వకారణమని హాజరైన సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి రామచంద్ర, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, నగర అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, గౌరవ సలహాదారులు రామాంజనేయులు, తాడిపత్రి డివిజన్ నాయకులు వెంకటరమణ, దివాకర్, వెంకటయ్య, సుబ్బరాయుడు, భాస్కర్ యాదవ్, చెన్నారెడ్డి, నాగేంద్ర రెడ్డి, రవిశంకర్, రంగయ్య, ప్రతాప్ రెడ్డి, బాబు, జిలానీ భాష, సుధాకర్, నజీర్, నారాయణ రెడ్డి మరియు వాణి కాలేజ్ ప్రిన్సిపల్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

యర్రంపల్లి అంగన్వాడీ కేంద్రంలో ముగిసిన పౌష్టికాహార మాసా త్సవ కార్యక్రమం.



చెన్నేకొత్తపల్లి అక్టో బిజ్బర్ 07 (సీమ వార్త) : సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 7 వ తేది వరకు చెన్నేకొత్తపల్లి లో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల లోని అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ ఉత్సవ లో భాగంగా పౌష్టికాహార మాసోస్తవ కార్యక్రమములు జరిగాయి. ఇందులో భాగంగా బుధవారం చెన్నేకొత్తపల్లి మండలంలోని యర్రంపల్లి గ్రామములో వున్న అంగన్వాడీ కేంద్రంలో సీ.డీ.పీ.ఓ .కవితాదేవి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ ప్రశాంతి ఆధ్వర్యంలో ముగింపు పౌష్టికాహార మాసోస్తవ కార్యక్రమం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణీ మహిళలు, బాలింతలు, చంటి పిల్లలతల్లులకు, కిషోర్ బాలికలకు పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి సూపర్ వైజర్ తెలియ చేసారు. ఈ అంగన్వాడీ కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881